ఘనంగా మహిళా దినోత్సవం

నాచారంలో ఆశ వర్కర్లను సన్మానిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్.

నాచారం మార్చి 15: నాచారం డివిజన్‌లో పనిచేస్తున్న 26 మంది ఆశ వర్కర్లతో శనివారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆశ వర్కర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి బహుమతులు అందజేశారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

కార్పొరేటర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బస్తీవాసులు

రామంతపూర్, మార్చి 15: చిలుకానగర్ డివిజన్‌లోని అన్ని కాలనీలు, బస్తీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. శనివారం మాజీ కౌన్సిలర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలోశనివారం నాగదేవత టెంపుల్ ఎదురుగా చిలుకానగర్ గుట్టపైన ఉన్న వీధుల్లో సీసీ రోడ్డు, స్ట్రామ్ వాటర్ డ్రైన్,వీధిలైట్లు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నాయకులు, బస్తీ వాసులు డివిజన్ కార్పొరేటర్‌కు వినతి పత్రం ఇచ్చారు.అనంతరం కార్పొరేటర్ వారితో మాట్లాడుతూ నూతన ప్రతిపాదనలు పంపిస్తామని, నిధులు మంజూరైన వెంటనే పలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాలేందర్,శేఖర్, నవీన్, పాండు, నాగేశ్, సమద్, శ్రీకాంత్ యాదవ్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం భగత్‌సింగ్,రాజ్‌గురు, సుఖ్‌దేవ్

మేడ్చల్,మార్చి 15: యువతకు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్ దేవ్ ఆదర్శమని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అవినాశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ అన్నారు. అమరవీరులను స్మరించుకుంటూ శనివారం మేడ్చల్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ బాధ్యులు కిరణ్ ప్రసాద్, మాజీ జిల్లా కార్యదర్శి ఎంపీ నరేశ్, జిల్లా కార్యదర్శి కొమురయ్య, సీఐటీయూ మండల నాయకులు రమేశ్, నర్సింగరావు, శ్రీనివాస్, సాయి, చరణ్, రాకేశ్, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులను స్మరించుకుంటూ మేడ్చల్ పట్టణంలో ఎస్ఎఫ్ఐ ర్యాలీ

ఏఐతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

మల్లాపూర్,మార్చి 15: ప్రభుత్వ పాఠశాలలో ఏఐ విద్యను ప్రారంభించడం ద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రవీందర్ అన్నారు. శనివారం మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏఐ విద్యను ప్రధానోపాధ్యాయులు పద్మారావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కూడా ఆధునిక విద్య, క్రిటికల్ థింకింగ్, ఎడ్యుకేషన్, డిజిటల్ లిటరసీ, దిగువ తరగతి నుంచి అవగాహన పెరుగుతుందని ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా గుర్తించి ఉప్పల్ మండలంలోని మల్లాపూర్ స్కూల్‌ను ఎంచుకోవడం చాలా సంతోషకర అన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ డిస్ట్రిక్ట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్, ఉపాధ్యాయుల బృందం, యునైటెడ్ వే అఫ్ హైదరాబాద్ ఆకృతి ప్రాజెక్ట్ సీనియర్ ప్రాజెక్ట్ లీడ్ సబిత కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ నూకల స్వాతి యాదవ్ పాల్గొన్నారు.

మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏఐ విద్యను ప్రారంభిస్తున్న జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రవీందర్

ముస్లింలకు నిత్యావసరాలు పంపిణీ

నిరుపేద ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శిరిషా సోమశేఖర్ రెడ్డి

కాప్రా,మార్చి 15: నిరుపేద ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఏఎస్‌రావు నగర్ డివిజన్ అణుపురం కాలనీ సమీపంలోని మసీదులో రంజాన్ సందర్భంగా రియాజ్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం మహిళలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పండుగను పురస్కరించుకొని ఎన్నో సంవత్సరాలుగా నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న రియాజ్‌ను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలను మున్ముందు కొనసాగించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సోమ శేఖర్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, బేతాళ బాలరాజు, కుమారస్వామి, మణెమ్మ, రహీం తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

వైష్ణవి (ఫైల్)

మల్కాజిగిరి, మార్చి 15: యువతి అదృశ్యమైన ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సునీల్ కుమార్ కథనం ప్రకారం... జేఎల్ఎస్ నగర్‌కు చెందిన వైష్ణవి(22), పెండ్లి గురించి తల్లి భారతితో గొడవ జరిగింది. శుక్రవారం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. రాత్రికి తిరిగి ఇంటికి రాలేదు. ఆమె కోసం కటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ దొరకలేదు. తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అయ్యప్ప ఆలయానికి విరాళం

రామంతాపూర్,మార్చి 15: రామంతపూర్‌లో అయ్యప్ప స్వామి ఆలయ పునర్నిర్మాణానికి సుప్రయూత్ అసోసియేషన్ చైర్మన్ గడ్డం సాయికిరణ్ లక్ష రూపాయలు విరాళాన్ని శనివారం అందజేశారు. ఆలయ ప్రతినిధులు ఆయన కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర నాయర్, రేవు నరసింహ కురుమ, నగేశ్ గుప్తా, దయాకర్‌రెడ్డి, సంతోశ్ గుప్తా , రామలింగేశ్వర,లింగంగౌడ్, అరుణ్ సాయి, నాంచారి నాసు సతీశ్ ఆలయ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

This is to inform the general public that **Atipamula Nirmala and Atipamula Sathaiah** is the Owner of H.No. 2-4-44/30/B/6C Part, Plot No. 16 Part, land admeasuring 180.5 Sq.yds., situated at Sairamanagar, Nagole Village, Uppal Mandal, Medchal-Malkajgiri District who acquired the same vide Registered Sale Deed No. 13924/2017, Dated 25-10-2017 from the legal heirs of Saggam Anjaiah. Saggam Anjaiah became owner vide Registered Sale Deed No. 254/2000, Dated 13-01-2000.

Whoever has got any claims or rights over the above mentioned property. Please Contact J.Sivanesan, Advocate, Contact No. 9393099915 within 10 days from date of publication of this notice.

నేడు ఉచిత వైద్య శిబిరం

ఘట్ కేసర్, మార్చి 15: ఎన్ఎఫ్‌సీనగర్‌లో ఆదివారం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వై.సుందర్ రావు కోరారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని ట్రస్ట్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని బస్తీ దవాఖాన ఆవరణలో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్ష, ఉచిత ఫిజియోథెరపీ, ఆక్యుపంక్షర్ తదితర ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఆయా కాలనీలు, గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

'ఆపరేషన్ కగార్‌ను విరమించుకోవాలి'

జవహర్‌నగర్,మార్చి15: ఆదివాసీలపై పారామిలటరీ బలగాల మారణ హోమాన్ని ఆపాలని, అటవీ భూముల్లో సంపదను కొల్లగొట్టేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త నాటకానికి తెరలేపి అమాయక గిరిజనులను మావోయిస్టులుగా ముద్ర వేసి మట్టుబెట్టడం దుర్మార్గమని, కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను వెంటనే విరమించుకోవాలని ఐఎఫ్‌టీయూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా ఎత్తిపట్టండని ప్రగతిశీల మహిళా సంఘం(పీవోడబ్ల్యూ విముక్తి) ఇచ్చిన పిలుపులో భాగంగా పెర్క సునీత ఆధ్వర్యంలో జవహర్‌నగర్ కార్పొరేషన్ శనివారం మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షేక్ షావలి హాజరయ్యారు. అనంతరం మహిళలతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సంబురంగా జరిపారు. ఈ కార్యక్రమం లో పద్మ, యమున, ఉమ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల్ పూర్వవైభవానికి కలిసిరావాలి



ఘట్‌కేసర్ పోస్టాఫీస్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డికి ఉత్తరాలను పోస్ట్ చేస్తున్న పూర్వ విద్యార్థులు

ఘట్‌కేసర్,మార్చి15: గురుకుల్ విద్యాలయానికి పూర్వవైభవం కల్పించేం దుకు పార్టీలు కలిసి రావాలని మాజీ సర్పంచ్, గురుకుల్ పూర్వ విద్యార్థి అబ్బసాని యాదగిరి యాదవ్ కోరారు. ఘట్‌కేసర్ పట్టణంలోని పోస్టాఫీస్ వద్ద గురుకుల్ విద్యాలయానికి పూర్వ వైభవం కల్పించాలని చేపట్టిన సేవ్ గురుకుల్ కార్యక్రమంలో భాగంగా శనివారం పూర్వ విద్యార్థులు కందిసాయిరాం,ఎర్రం శ్రావణ్, నరేశ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్‌కు ఉత్తరాలను పోస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో కేఫా, మానుక కుమార్, చుక్కల రవిశంకర్, శివరాత్రి సురేశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

గ్రూప్-1 సాధించిన యువతికి సన్మానం

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 15: గ్రూప్-1లో ఉద్యోగం సాధించిన సెరినిటీ పాఠశాల విద్యార్థిని శివానిని పాఠశాల ముఖ్యకార్యదర్శి నోముల వసంత, కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి శనివారం శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అల్వాల్ చౌరస్తాలోని జేఏసీ ప్రాంగణంలో నిరసన దీక్షలు చేస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు

ఎస్సీ వర్గీకరణ అయ్యేవరకు ఉద్యోగ ఫలితాలు నిలిపేయాలి

కీసర /మల్కాజిగిరి, మార్చి 15: ఎస్సీ వర్గీకరణకరు చట్టబద్ధత వచ్చే వరకు ఉద్యోగ నియమకాల ఫలితాలను నిలిపివేయాలని మాదిగ పోరాట సమితి, వికలాంగుల పోరాట సమితి నాయకులు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. శనివారం అల్వాల్ చౌరస్తా జేఏసీ ప్రాంగణంలో, కీసరలో చేపట్టిన నిరసన దీక్షలో మాదిగ రిజర్వేషన్ సమితి, వికలాంగుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు అయ్యే వరకు ఉద్యోగాల ఫలితాలను ప్రభ్వం నిలిపివేయాలన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాటను ని లుపుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాంబాబు, స్వామి,రామచంద్రమాదిగ, ఎస్ వినయ్, సురేష్, షేక్ షబానా, శోభ, కీసర మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మంచాల మహేందర్, గణేశ్, కుమా ర్, పెంటయ్య, సుదర్శన్, సుజాత, శ్రీనివాస్, సంతోష్, పరమేశ్, భాస్కర్, నరసింగరావు, రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నాగార్జుననగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నాగార్జుననగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు

చర్లపల్లి, మార్చి15: చర్లపల్లి డివిజన్ పరిధిలోని నాగార్జుననగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా యావపురం రవి, మొగిలి కరుణాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. కాలనీ ఉపాధ్యక్షులుగా సయ్యద్ సాదిక్, బైరాంకొండగోపాల్‌యాదవ్, మచ్చ మహేందర్‌గౌడ్, కోశాధికారిగా బొల్లంపల్లి శ్రీకాంత్ రెడ్డి, సహాయ కోశాధికారిగా ఏర్పుల సాయి వివేక్, సహాయ కార్యదర్శులుగా మేడిపల్లి శ్రీశైలం, బైరంగోని వెంకటేశ్‌గౌడ్, సిద్దగొని నాగరాజుగౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా మహ్మద్ జహింగీర్‌పాషా, చింతల కొండల్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష్య, కార్యదర్శులు యావపురం రవి, కరుణాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, కాలనీలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోకాలనీవాసులు ఉన్నారు.

మట్టిని తరలిస్తున్న లారీ పట్టివేత.. జరిమానా

శామీర్‌పేట్, మార్చి15: ఆక్రమంగా మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వెంకట నర్సింహా రెడ్డి హెచ్చరించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ రజనీకాంత్ తమ సిబ్బందితో కలిసి గురువారం రాత్రి లింగాపూర్ తండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ లారీ పట్టుకుని కార్యాలయానికి తరలించారు. ఆ లారీయజమానికి రూ. 15 వేల జరిమానా విధించినట్లు తహసీల్దార్ తెలిపారు.

నేర నియంత్రణలో వారి పాత్ర అద్భుతం

ఆర్‌కెఎస్‌సీ నాలుగో వార్షిక జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న కౌన్సిల్ చైర్మన్, కమిషనర్ సుధీర్ బాబు

సిటీబ్యూరో, మార్చి15.(నమస్తే తెలంగాణ): సమాజంలో నేర నియంత్రణలో తమ వంతు పాత్ర నిర్వహించి, కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు పాటు పడుతున్న రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సిబ్బందిని రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ చైర్మన్, కమిషనర్ సుధీర్ బాబు ప్రశంసించారు. శనివారం రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ నాలుగో వార్షిక జనరల్ బాడీ సమావేశం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుధీర్ బాబు హాజరై మాట్లాడుతూ.. ' మహిళల భద్రత కోసం రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ భాగస్వామ్యంతో ఎన్నో విభిన్న అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం రోడ్డు భద్రత పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు భారీ ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మహిళల కోసం ఉమెన్ ఫోరం ఆధ్వర్యంలో ప్రత్యేక జాబ్ మేళాను రేపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 1500 ఉద్యోగ ఖాళీలకు గాను దాదాపు 1800 మంది ఆశావహులు రిజిస్ట్రేన్ చేసుకున్నట్లుగా, ఉద్యోగమేళాకు విశేష స్పందన వస్తున్నట్లుగా కమిషనర్ ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ పీవీ పద్మజ ,యాదాద్రి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్, క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు, అడ్మిన్ డీసీపీ ఇందిర, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులు తదితర అధికారులు పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో అవుషాపూర్ అభివృద్ధి

అవుషాపూర్ పంచాయతీ కార్యాలయం వద్ద పీహెచ్‌డీ విద్యార్థులతో మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కావేరి

ఘట్ కేసర్, మార్చి 15: అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ఉత్తమ పంచాయతీగా గుర్తింపు తెచ్చుకుని అవార్డులను కైవసం చేసుకున్న అవుషాపూర్ గ్రామాన్ని రాజేంద్రనగర్‌లోని తెలంగాణ ప్రభుత్వం, ఆర్‌బీఐ ఆధ్వర్యంలోని ప్రతిష్టాత్మక మైన సెంటర్ ఫర్ సోషల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌లో విద్యను విద్యనభ్యసిస్తున్న పీహెచ్‌డీ విద్యార్థుల బృందం అవుషాపూర్ గ్రామాన్ని శనివారం సందర్శించారు. ఏనుగు కావేరి సర్పంచ్‌గా ఉన్న సమయంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన తీరును విద్యార్థి బృందం ప్రశంసించారు. గ్రామంలో కలియ తిరుగుతూ ప్రభుత్వ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రైతుల వ్యవసాయ పద్ధతులను పరిశీలించారు.అవుషాపూర్ పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచి ఆదర్శంగా నిలిపినట్లు మాజీ సర్పంచ్ కావేరి పేర్కొన్నారు. గ్రామలో మౌలిక వసతుల కల్పనను విద్యార్థులు పరిశీలించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కావేరి, నాయకులు మచ్చేందర్ రెడ్డి, విద్యార్థుల బృందం, స్థానికులు తదితరులు పాల్గొన్నారు..

హోలీ ఈవెంట్‌లో యువకుడిపై కత్తితో దాడి

పీర్జాదిగూడ మార్చి 15: హోలీ ఈవెంట్‌లో జరిగిన చిన్న గొడవ కత్తిపోట్లకు దారి తీసింది. ఈ ఘటనలో యువకుడు పై దాడికి పాల్పడిన ఇద్దరిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.... బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి చెంగిచెర్ల ద్వారకానగర్ కాలనీకి చెందిన ఉప్పు ఆదిత్య తన స్నేహితులైన సుహాస్, సన్నీ, సాయి, శ్రవణ్‌తో కలిసి శుక్రవారం హోలీ సందర్భంగా నారపల్లి వెంకటాద్రి టౌన్ షిప్‌లో నిర్వహిస్తున్న హోలీఖేల్ ఈవెంట్‌కు సాయంత్రం వెళ్లారు. అయితే ఈవెంట్‌లో సౌండ్ సిస్టం వద్ద కాలు తగిలిందన్న విషయంపై నారపల్లికి చెందిన శివశంకర్ యాదవ్ చౌదరిగూడకు చెందిన జయకృష్ణతో ఆదిత్య మధ్య తోపులాట జరిగి చిన్నపాటి గొడవకు దారితీసింది. దీంతో ఇంటికి వెళ్లేందుకు తన స్నేహితులతో కలిసి ఆదిత్య నారపల్లి చౌరస్తా వద్దకు వచ్చి నిలబడి ఉండగా జరిగిన గొడవ మనసులో పెట్టుకున్న జయకృష్ణ,శివశంకర్ కలిసి బైక్‌పై వచ్చి నిలబడి ఉన్న ఆదిత్యపై ఒక్కసారిగా కత్తితో డాడికి పాల్పడి కడుపులో ఛాతిపై పొడిచి పరారయ్యారు. ఈ దాడిలో తీవ్ర గాయాలైన ఆదిత్యని వెంటనే స్నేహితులు కలిసి చికిత్స నిమిత్తం ఉప్పల్ ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు శనివారం ఇద్దరు నిధులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

మహిళ అదృశ్యం

పోచారం: పోచారం పోలీస్టేషన్ పరిధిలో పరిధిలోని జయపురి కాలనీకి చెందిన మహిళ అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసుల కథనం ప్రకారం.. బి.నవలత(23) అనే మహిళ ఇంటి నుంచి వెళ్లేటుప్పడు పర్పుల్ కలర్ టాప్,క్రీమ్ కలర్ లెగ్గింగ్ ధరించి ఉందన్నారు..సాధారణ రంగు,5 అడుగుల ఎత్తు ఉంటుందని వివరించారు.ఈమేరకు భర్త శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

సీఐటీయూలో కార్మికులు చేరిక

రామంతాపూర్,మార్చి 15: ఇసుక లారీ అన్ లోడింగ్‌కు చెందిన 100 మంది కార్మికులు శనివారం సీఐటీయూలో చేరారు.ఈ సందర్భంగా సీఐటీయూ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి వెంకన్న మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి నిస్వార్థంగా పని చేసే సీఐటీయూలో చేరినందుకు వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు గంగారాం భాస్కర్, ప్రసాద్ లక్ష్మణ్, రమేశ్ ,వీరాలాల్, యాదగిరి, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరామ్‌కు ఘన నివాళి

రామంతాపూర్:నాచారంలో కాన్షీరామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దళిత సంఘాల జేఏసీ వ్యవస్థాపకులు నల్లా రాధాకృష్ణ,దళిత జేఏసీ నాయకులు.

బీఈడీ పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 15 : ఓయూ పరిధిలోని బీఈడీ పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలను శనివారం విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నవంబర్‌లో జరిగిన బీఈడీ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాక్ పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవాలని తెలిపారు.

ప్రీ పీహెచ్‌డీ పరీక్షా ఫీజు స్వీకరణ గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని ప్రీ పీహెచ్‌డీ(పీహెచ్‌డీ కోర్స్ వర్క్) పరీక్షా ఫీజు స్వీకరణ గడువు పొడిగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని ఫ్యాకల్టీల ప్రీ పీహెచ్డీ రెగ్యులర్, బ్యాక్‌లాక్, పన్ టైంచాన్స్ పరీక్షా ఫీజును ఈ నెల 24లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. పరీక్షలను ఏప్రిల్ నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని తెలిపారు.

ఆకట్టుకున్న కూచిపూడి

రామంతపూర్, మార్చి 15: ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం భారతి కూచిపూడి డాన్స్ అకాడమీ , గురురత్న చింత శివ అదినారాయణ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా వసుధ, శ్రావణి ప్రియా, శ్రావ్య శ్రీహరిత, సంయుక్త, నీలోత్పల, లేఖ శ్రీ , లోహిత, చర్విత, నివేదిత, స్నేహిత, సహస్ర, నందిక, వంశిక, లౌక్య ప్రియా, నందిని, తన్వి రెడ్డి, వసు ప్రియ. నాట్య గురువులు యక్షగాన కంటివర డాక్టర్ పసుమర్తి శేషు బాబు, కళారత్న డాక్టర్ వనజ ఉదయ్ కళాకారులను అభినందించారు.

మజ్జిగ పంపిణీ ప్రారంభం

మేడ్చల్ ఆర్టీసీ డిపోలో మజ్జిగ పంపిణీ చేస్తున్న డీఎం సుధాకర్

మేడ్చల్, మార్చి 15: వేసవిప్రారంభమైన దృష్ట్యా ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ పంపిణీని శనివారం ప్రారంభించారు. డిపో కార్యాలయ ఆవరణలో డ్రైవర్లు, కండక్టర్, సిబ్బందికి డిపో మేనేజర్ సుధాకర్ మజ్జిగ ప్యాకెట్లను అందజేసి, పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రామారావు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

వందశాతం పన్నుల వసూళ్లే టార్గెట్

పోచారం,మార్చి15: పోచారం మున్సిపాలిటీలో పూర్తి స్థాయి పన్నుల వసూళ్ల కోసం కృషి చేస్తున్నట్లు కమిషనర్ వీరారెడ్డి,మేనేజర్ నిర్మల తెలిపారు. మున్సిపాలిటీలో మొత్తం రూ.17కోట్లు వసూళ్లు కావల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ.9 కోట్ల,4లక్షలను వసూలు చేసిన